



ఊర్వశి సుబ్బారావువంక చూసి నవ్వింది.

సుబ్బారావు ఉబ్బి తబ్బిబ్బై.... విశ్వేషుడై ఆమె వంక చూస్తూ చలనంలేని శిలై పోయాడు. అది ఉదయంలాంటి కలో.... భ్రమో. నిజమో తేల్చుకోలేకపోతున్నాడు.

ఊర్వశి మళ్ళీ నవ్వింది....

సుబ్బారావు గుండెల్ను పిండేసింది.

అతను ఆమెనే చూస్తూ 'తప్పయిందండీ.... సారీ!' అని క్షమార్పణ చెప్పుకుంటూ ఊర్వశిని సమీపించబోయేంతలో హిడింబాసురిణిలాంటి మధ్య వయస్కురాలు రాకెట్‌లా 'రయ్' మని దూసుకొస్తూ,

"ఇక్కడేం చేస్తున్నావ్? నాచెయ్యి వదలొద్దని ఎన్నిసార్లు చెప్పాలి నీకు?.... రా" అంటూ ఊర్వశిని బరాబరా ఈడ్చుకుంటూ ఆ మార్కెట్ జనసందోహంలో మాయలేడిలా మాయమైపోయింది.

సుబ్బారావు ఆ క్షణంలో జానపద హీరోలా పరకాయ ప్రవేశంచేసి, ఆ రాక్షసితో బాణ, గదాయుద్ధంచేసి ఊర్వశిని ఆమె చెరనుండి విడిపించుకొచ్చి, పుష్పక విమానంలాంటి తన భూలోక వాహనమైన సైకిల్‌మీద ఎక్కించుకునొచ్చి,

"ఈమెను నేను ప్రేమించాను.... పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. నీ ఆశీర్వాదం కావాలి బామ్మా" అంటూ....

కానీ ఇది సినిమాకాదు.... కలకాదు!

ఊర్వశి. ఏం చుట్టరికమో.... హిడింబాసురిణీ.... ఇద్దరూ మాయమైపోయారప్పటికే.

చెల్లాచెదురైన దొండకాయలనూ, వంకాయలనూ, కొత్తిమీర కటల్నూ.... అన్నిటినీ సంచీలోకి ఎత్తుకుంటూ వేయికళ్ళతో ఊర్వశి మళ్ళీ కనిపించి తనవంక చూస్తూ నవ్వుతుందేమోనని ఆశగా పరిసరాలన్నీ గాలించాడు సుబ్బారావు

'ఛీ....' తనమీద తనకే విరక్తి కలిగింది ఆ నిరాశ విందిన సమయంలో అతనికి.

ఎలాగో అప్పటికి ఇల్లు చేరగలిగాడు కానీ భోజనం చేయాలనిపించలేదు. బామ్మగారి సంతృప్తి కోసం ఏవో రెండు మెతుకుల్ని కొరికి ఆఫీసులో పడ్డాడు. పనిమీద ధ్యానం చూపించలేకపోయాడు. ఏ ఫైల్ తెరిచినా ఊర్వశి రూపమే నవ్వుతూ కనిపిస్తూంది. రెండు జడలు కవ్విస్తూ కళ్ళముందు కదలాడుతూన్నాయి ఆ సమయంలో ఆ నాలుగుగోడల మధ్యనుంచి బైటపడి ఆమెకోసం ఊరంతా గాలించి ఎలాగైనా పటుకోవాలన్న కోరికకలిగింది. మనసుతో పాటు కాలమూ ఉరకలువేస్తూండగా అయిదైపోయింది.

ఓ అరగంట ఏంచేయాలో తోచని సందిగ్ధంతో అటూఇటూ తిరిగి ఇంటికి బైల్దేరాడు సుబ్బారావు.

యధాలాపంగా అటూ ఇటూ దిక్కులు చూస్తూ సైకిల్ తొక్కుతూన్న సుబ్బారావు ఇంటిని సమీపిస్తూండగా ఎదుటిలైను మూడో ఇంటి డాబా పిట్టగోడనానుకొని నిలొన్న ఓ రెండుజడల అందాలరాశి తనను చూసి నవ్వుతూ కనుపించింది.

ఆ నవ్వును వెంటనే పసిగట్టగలిగాడు సుబ్బారావు. మొహాన్ని మరింత పరికించి చూసాడు. గుండె చెప్పలేనంత వేగంగా కొట్టుకోడం ప్రారంభించింది.

సందేహంలేదు.... ఊర్వశే!

తననే చూసినవ్వుతోందనటంలోనూ ఎలాంటి సందేహమూ లేదు.

సుబ్బారావుకు ఆ నవ్వులో కోటి అర్థాలు కానవచ్చాయి. వేయి వేణువులగానం చెవులకు వినిపిస్తూంది సన్నగా. హృదయం ఆనందంతో తబ్బిబ్బైపోతూంది.

తన ప్రమేయం లేకుండానే అతని పెదాల మీదనూ చిరునవ్వు వెల్లివిరిసింది.

ఓ.కే అన్నట్లుగా ఊర్వశి మళ్ళీ అతన్ని చూసి నవ్వుతూ.... అంతలోనే సిగ్గు ఆవరించుకుంది కాబోలు. చూపుకు అందకుండా మాయమైపోయుంది.

సుబ్బారావు ఇంటోకి ఎలా చేరగలిగాడో అతనికే తెలీదు. కన్నుమూసినా తెరచినా ఊర్వశి రూపమే. ఆమె రకరకాల భంగిమలలో నృత్యం చేస్తూన్నట్లు అనిపించింది ఆరాత్రి నిద్రలో.

మర్నాడు నిద్రలేచినప్పటినుంచీ గుమ్మంలోనే తారటాడుతూ పిచ్చివాడైపోయాడు సుబ్బారావు. ఆఫీసుకు వెళూన్నప్పుడు కూడా ఊర్వశి దర్శనభాగ్యం కాలేదు. సాయంత్రం కొరకు వేయి కళ్ళతో ఎదురుచూసి.... చూసి

> ఆ నవ్వును వెంటనే పసిగట్టగలిగాడు సుబ్బారావు. మొహాన్ని మరింత పరికించి చూసాడు. గుండె చెప్పలేనంతగా కొట్టుకోవడం ప్రారంభించింది. సందేహంలేదు, ఊర్వశే.



అలసిపోయి, ఆయిదుగంటలకు ఐదు నిమిషాల ముందే ఆఫీసునుంచి బైటపడి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లా ఇంటి సందు సమీపిస్తూ ఆ డాబా పిట్టగోడవంక చూసాడు.

ఊర్వశి తన రాకకోసమే నిన్నటిలా డాబా మీద నిల్చొందనిపించింది సుబ్బారావుకు. ఆ ఆలోచన అతణ్ణి తబ్బిబ్బు చేసింది.

అదే చూపు....అదే నవ్వు :....

తనూ నవ్వుల పువ్వులను విసిరేసాడు ధైర్యంగా.

జవాబుగా ఊర్వశి మళ్ళీ నవ్వుతూ అతని వైపు చూసింది.

'ఊర్వశీ!....నీవే నా ప్రేయసి!' సినిమా పేరు గుర్తురాగానే సుబ్బారావు తనను తాను హీరోగా ఊహించుకుంటూ హాయిగా ఊపిరి పీల్చి ఒదిలాడోసారి.

ఆ తర్వాతి మూడు రోజులూ .... అతని పరిస్థితి ఎంతో మారిపోయింది.

పగలు భోజనం రుచించలేదు .... రాత్రి నిద్రపటలేదు

కలల్లో జీవిస్తూ ఊహల్లో ఊయలలూగాడు.

ప్రేమకథల పుస్తకాలు తెగ చదివేసాడు ఆ తర్వాతివారంలో. సెక్స్. లవ్‌సీన్స్ ఎక్కువగా ఉన్నట్లు విన్న ప్రతీ సినిమా చూసేసాడు. ఈ పది రోజుల్లో దాదాపు ప్రతి సాయంత్రం ఊర్వశి దర్శనం అవుతూనేఉంది.

అదేనవ్వు !....అవే చూపులు ....

రెండు రోజుల క్రితం ఆమె కనుపించక పోతే తన ప్రేయసికి ఏమైందోనని చెప్పలేనంతగా ఆరాటపడి యాడు. తనే నేరుగా వాళ్ళ ఇంటికివెళ్ళి ఊర్వశికి ఏమైందోనని తెలుసుకోవాలనిపించిందికానీ బాగా ఆలోచించిన మీదట ఆ ప్రయత్నాన్ని విరమించుకుని ఆ మర్నాడు రోజంతా గుమ్మంలోనే తారటాడాడు ఆఫీసుకు శెలవుపెట్టి కాని సాయంత్రం మాత్రమే ఆమె దర్శనం కలిగింది డాబామీద. నవ్వుతూనే కనుపించింది. అప్పటికీగాని అతని మనసు కుదుటపడలేదు. ఆరాత్రి తృప్తిగా భోంచేసాడు.

మనవడి వింత ప్రవర్తన బామ్మగారికి అర్థంకాలేదు. సుబ్బారావుని అడగలేకపోతుంది

ఆ రోజురాత్రి సుబ్బారావుకు కొంచెం నిద్ర ముంచుకు రావటంతో తక్కువ ఓ కల కూడా కమ్మగా కమ్ముకుంది అతన్ని.

అందమైన పార్కు....

నందివర్ధనం చెట్టుక్రింద తను ఊర్వశి! కాసేపటికి ఆమె ఒడిలో తను తల పెట్టుకుని కబురు చెప్పుకుంటూ ఆమెవొలిచి అందిస్తున్న వేరుశనగ పప్పులను నముల్తూ తన మాటలతో మధ్య మధ్య నవ్విస్తూంటే కిలకిలా నవ్వుతూ తన ముఖంలోకే చూస్తున్న ఊర్వశి !....

అంతలోనే కల చెదిరిపోయింది. అందుకు విసుగు కలగలేదతనికి. హాయిగా ఆ కలను నెమరువేసుకుంటూ ఊహాల్లో తేలిపోతూంటే మళ్ళీ నిద్రపట్టింది.

మరో కల.... అంతులేని కలలే కలలు !....

సినిమాహాల్లో.... ఓ ప్రక్క నలు లు కుట్టి చంపేసున్నా... ఒకరి చేతిలోని మరొకరి చేతిని ఎడతెరిపిలేకుండా నలుపుకుంటూ ....

సినిమాలోలాగా.... తరువాత జలుబు, జ్వరం దాడి చేసినా సరే.... ఒకరికొకరికి దగ్గరగా జరిగి వర్షంలో తడుస్తూ నడుస్తూ ....

అప్పటికి ఇకసుబ్బారావు ఊర్వశిని పూర్తిగా ప్రేమించేసాడు అతని హృదయంలో ఊర్వశికి తప్ప మరెవ్వరికీ రవ్వంత చోటుకూడా మిగిలి లేదు. ఆమె లేనిదే అతను ఇక బ్రతకని పరిస్థితి అది.

నవ్వులో తృప్తి కలగటంలేదు....

ఎలాగైనాసరే తన హృదయ సామ్రాజ్ఞితో మాట్లాడాలి !

ఆడపిల్ల తనంతగా తాను ఎలా మాట్లాడగలదు ! తనే ముందు ఆమెతో ఎలాగైనా మాట్లాడాలని అయితే అనుకున్నాడు కానీ ఎలాగో అర్థం కావటంలేదు ఎంత జుట్టు పీక్కున్నా. ఆ సమస్య పరిష్కారం గురించి ఆలోచిస్తూ ఆఫీసులో ఎవరి మాటల్నా పట్టించుకోటంలేదు.

'ఈ మధ్య మన రమణారెడ్డి చాలా మారిపోయాడోయ్ ! అయిదు అవకుండానే ఆఫీసులోంచి బైటపడుతున్నాడు.... కోడి జూటులాంటి ఆ పీచును ఒకటికి నాలుగుసార్లు ఎలా దువ్వేస్తున్నాడో చూడు !.... ఆ పెదాలమీద చిరునవ్వు కూడా చిందులేస్తోందీమధ్య !....'

'ఏంటోయ్ విషయం' అంటూ అతన్ని ఇద్దరు.... ముగ్గురు నిలదీసి అడిగారు కూడా.

వాళ్ళకు సమాధానంగా ఓ రోమియో పోజులో చిరునవ్వును విసిరేస్తున్నాడు.

తను నవ్వినప్పుడల్లా రోజూ అయిదింటికల్లా డాబామీద తనకోసం ఎదురుచూస్తూ తను కనిపించగానే నవ్వుతూ కవ్వించే అప్సరస.... ఊర్వశి గుర్తొస్తుంది

అంతే.... సాయంత్రంకోసం ఎదురుచూస్తూ కూర్చుంటాడు.

ఆ సాయంత్రం ఆఫీసు వదులుండగా సుబ్బారావు బుర్రలో ఓ బ్రహ్మాండమైన ఆలోచన మెరుపులా తళుక్కుమంది. ఆలస్యం చెయకుండా వెంటనే మార్కెట్‌కు వెళ్ళి తన బామ్మకు ఇష్టమైన నల్లద్రాక్ష పళ్ళను కొనుక్కుని ఇంటి ముఖం పట్టాడు. లంచం లేనిదే మంగలి దగ్గర నుంచీ మంత్రివరకూ లొంగరన్నది అతని అభిప్రాయం.

రోజూలాగాకాక ఆ రోజు మార్కెట్‌కు వెళ్ళటంవల్ల ఇంటి సందు చేరేసరికి ఆలస్యమైపోయింది. ఊర్వశి వాళ్ళింటి డాబా పిట్టగోడమీద కనిపించకపోవటంతో సుబ్బారావు నీరసించి పోయాడు. తన రాకకోసం 'కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసి, నిరాశతో వెళ్ళిపోయుంటుంది' అనుకుని విచారిస్తూ ఇల్లు చేరాడు.

ద్రాక్షపళ్ళను బామ్మగారి చేతిలో పెడుతూ తన మనసులోని మాటనూ మెల్లగా బైటపెట్టాడు ముద్దుల మనవడు.

"బామ్మా, మనఎదుటిల్లైను మూడో ఇంట్లోకి ఎవరో కొత్తగా వచ్చినట్టున్నారు...." క్యాజువల్‌గా అన్నాడు సుబ్బారావు.

"అవునాఁ. ఎవరో వచ్చినట్లున్నారు."

"అటునుంచి వెళ్తూంటే ఆ ఇంటి నుంచి కమ్మని భగవద్గీత శ్లోకాలు వినిపిసుంటాయి రోజూ. అక్కడే నిలబడివినాలనిపిసుంది బామ్మా !...." బామ్మగారికి రామాయణ భాగవతాలన్నా, భగవద్గీత పఠనమన్నా ఎనలేని భక్తిశ్రద్ధలని తెలిసిన సుబ్బారావు ఆపదలేని ఓ చిన్న అబద్ధం ఆడాడు.

"అలాగా.... నాకు తెలీదురా .... నేనే వీలున్నప్పుడు వెళ్ళివాళ్ళనుపలకరించి వొస్తాను...." అంది బామ్మగారు మనవడి మాటలకు లొంగిపోయి.

"వాళ్ళింట్లో ఓ రెండు జడల అమ్మాయి ఉంది.... ఆ అమ్మాయే ఆ శ్లోకాలన్నీ చదువుతూందనుకుంటాను. ఆ అమ్మాయిని మనింటికి పిలిపింతుచునిరోజూ నువ్వూ అమె కినివొందకూడదూ ?...." బామ్మగారు వైకుంఠానికి వెళ్ళాలన్న కోరిక వున్నట్టుగా అన్నాడు సుబ్బారావు.

ఆవిడ ఆశ్చర్యంగా మనవడివంక చూస్తూ, "నీకు ఇవన్నీ ఎలా తెలుసురా ?...." అంది. ఆమె అలా అడగటంలో, 'ఓరి పిచ్చినన్నాసీ ?.... నీకు అమ్మాయిల్ని చూసే అలవాటు ఎప్పట్నుంచి అలవడదిరా ?' అన్నఅర్థం ధ్వనించింది.

"కళ్ళూ.... చెవులూ ఉండటంవల్ల ...." తనలో తను నవ్వుకుంటూ అన్నాడు సుబ్బారావు. 'హృదయం ఉండటం వల' అంటే



## ఏమైంది ?

సినిమాహాల్లోకి ఆలస్యంగా వచ్చాడు హనుమంతరావ్. అప్పటికే సినిమా స్టార్ట్ అయిపోయింది.

"ఏమండీ ! ఎంత సేపయింది సినిమా మొదలయి ?" ప్రక్క ఆసామిని అడిగాడు.

"ఇప్పుడే !" అన్నాడతను.

"మొదట ఏమైంది ?" ఆత్రంగా అడిగాడు హనుమంతరావ్.

"తెరలేచింది" తక్కున చెప్పాడు ప్రక్కనున్న ఆసామీ.

-రత్నప్రసాద్ (విశాఖపట్నం)

జబ్బా !                                                    -సాయికృష్ణప్రసాద్





## ఎలాగడుస్తుంది ?

"ఏమిట్రా! ప్రతినెలా జీతం తీసుకుని ఏడుపు ముఖం పెడతావు! ఉన్నది ఒక్కడివి నెలకు వెయ్యి రూపాయల జీతం కాందూ!" అడిగాడు గిరి హరిని.

"ఎలా సరిపోతుంది? ఇందులో వంద రూపాయలు మా అమ్మకి పంపాలి. ఏడొందలు బాంక్‌లో వెయ్యాలి. మిగిలిన రెండొందలతో నెలంతా ఎలా గడుస్తుంది చెప్పు?" అన్నాడు హరి.

—పి. శేషగిరిరావు (హైదరాబాద్)

బొమ్మకు అర్థంకాదనో, అపార్థం చేసుకుంటుందోనని.

"రేపు వాళ్ళింటికెళ్ళి ఆ అమ్మాయిని మనింటికి రమ్మనమని చెప్తా...." కృష్ణ భగవానుడు అర్జునుడికి ఉపదేశించిన గీతాసారం గురించి గుర్తు చేసుకుంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది బొమ్మగారు.

సుబ్బారావు సంతోషం ఆకాశాన్ని అందుకుని చుంబించింది.

అలవాటైన కలల కౌగిలిలో ఆ రాత్రి, ఊహల్లో రోజంతా గడిచిపోయింది.

ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకే ఇంటికి వచ్చేసాడు. సబ్బును నాలుగుసార్లు ముఖంనిండా పులుముకుని గబగబా మొహం కడిగేసుకుని బట్టలు మార్చేసుకున్నాడు. అద్దం ఎదురుగా నిల్చొని తన ప్రతిబింబాన్ని అందులో చూసుకుంటూంటే తనకు తానే క్రొత్తగా కనిపించాడు

బొమ్మగారు ఊర్వశి ఇంటికి వెళ్ళిందని తనకు తెలుసు.

అద్దంలోనే తనను తాను చూసుకుంటూ.

ఒరేయ్! సుబ్బారావ్ .... ఈ పాటికి బొమ్మ రెండు జడల ఊర్వశిని చూసి పలకరించి ఉంటుంది. 'కుందనపు బొమ్మలా ఉన్నావమ్మా!' అంటుంది. ఊర్వశి తెగసిగ్గుపడుతూ తల వంచేసుకుంటుంది

'మా ఇంటికి రామ్మా' అంటుంది బొమ్మ.

అందుకే ఎదురుచూస్తున్నా. తనను కలుసుకోవాలని ఆరాటపడుతున్నా మొదట సిగ్గుతో 'ఎందుకండీ?....' అంటుంది ఊర్వశి 'మీ మనవడు ఉంటారేమో' అంటుంది.

'అబ్బే .... వాడు అప్పుడే ఇంటికి రాడమ్మా....' అంటూ బొమ్మ ఆమెను తన వెంట ఇంటికి తీసుకొస్తుంది.

ఇద్దరూ ఇంటికొస్తారు .... తను ఎదురుగా నవ్వుతూ పలకరిస్తాడు.... ఊర్వశి సిగ్గుతో ముడుచుకుపోతూ ఓరకంట తనను చూస్తుంది.

"యూ లక్కీ ఫెలో ...." అంటూ అద్దంలోని తన బుగ్గమీద చిటికవేస్తూ మురిసిపోయాడు సుబ్బారావు.

ఇంక అక్కడ ఉండలేకపోయాడు. బొమ్మ రాక అనటంకన్నా. ఊర్వశి రాకకోసం తన నిరీక్షణ భరించలేనిదిగా మారుతూంది. ఆ గదిలోనే అటూ ఇటూ కాసేపు పచార్లు చేసాడు.... మంచంమీద కాసేపు కూర్చుని లేస్తూ మళ్ళీ అసహనంతో అటూ ఇటూ తిరిగాడు.

తలుపు తట్టిన శబ్దం వినిపించింది అంతలో.

సుబ్బారావు మొహం దేదీప్యమానంగా వెలిగింది. ఆశగా ముందు గదిలోకి వెళ్ళాడు.

బొమ్మ ఒక్కతే!....

నీరుకారిపోయాడు సుబ్బారావు.

"నువ్వు వచ్చేసావట్రా.... ఉండు కాఫీ నీళ్ళు పడేసొస్తాను...." అంటూ వంటింట్లోకి వెళ్ళింది బొమ్మగారు.

తనూ ఆమె వెనకే వెళ్తూ—

"ఆ ఎదురింటి వాళ్ళింటికి వెళ్ళావా బొమ్మా?" అనడిగాడు మెల్లగా సుబ్బారావు.

"అవున్రా! విజయనగరంనుంచి వచ్చార్ట... మనవాళ్ళే! చాలా మంచివాళ్ళు...."

'మనవాళ్ళే' అన్నమాట వినగానే సుబ్బారావు మరింత ఎగిరి గంతేసాడు.

"....ఇల్లంతా పిల్లలతో కలకలలాడుతూంది ఆవిడయితే అచ్చం లక్ష్మీదేవిలాఉందనుకో!.. స్థితికూడా బాగా ఉన్నట్లుగావుంది....'

"ఆ భగవద్గీత చదివేదెవరట బొమ్మా?...." అది అబద్ధం అని తెలిసినా. ఊర్వశి గురించి వినాలని తహతహలాడుతూ అడిగాడు సుబ్బారావు.

"నీ మొహం!.... నువ్వు ఏఇంట్లోనుంచి విన్నావో ఏమో?.... వాళ్ళింట్లో ఎవరూ భగవద్గీత చదవరుట ఆయన తప్ప. అదీ అప్పుడప్పుడు. నువ్వు అన్న ఆ రెండుజడల అమ్మాయి ఆవిడ అన్నగారి కూతురుట పాపం పిచ్చిదటరా...."

సుబ్బారావుగుండెల్లో ఆటంబాంబు పేలింది!

"పిల్లలనుకొడుతుందని పగలంతా ఓగదిలో కట్టిపడేసి. సాయంత్రం కాసేపు చల్లగాలికోసం డాబామీద తిరగనిస్తారట!.... ఎంత అందంగా వుంది!.... కానీ ఏంలాభం పాపం?...." చావు కబురు చల్లగా చెప్పారు బొమ్మగారు.

సుబ్బారావుకు పిచ్చిగావుందా సమయంలో.

'చచ్చాంరా భగవంతుడా!' అనుకుంటూ చేతులు రెండూ తలమీద పెట్టుకుని, 'ఇక జన్మలో ప్రేమ.... గీమ అంటూ ఆలోచించకూడదు' అనుకుంటూ తలమీద రెండుచేతుల్నీ తీసి రెండు చెంపల్నూ వాయించుకున్నాడు.... పాపం సుబ్బారావు. తన డబ్బా సైకిల్‌కు అనుకుని నిల్చొని.

❋

ఎవరిజేబులో? —బాసు

